నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 4 । మార్చి । 2024 । పేజీలు : 8

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్




5 లో

- నామినేటెడ్ పదవుల భర్తీ పై ఉత్కంఠ
- లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో
- ఆశావహుల్లో ఆరాటం
- నోటిఫికేషన్ విడుదలైతే పదవుల భర్తీలో ఆలస్యం

# నామినేటెడ్ ఎవరికో?



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 03, మేజర్ న్యూస్: పదేళ్ల నిరీక్షణ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇది వరకు ప్రతిపక్ష నాయకులుగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రధాన నాయకులు, ముఖ్య కార్యకర్తలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ నేతలు గంపెడాశతో ఉన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు పొందడం కోసం ఆశావహులు తమ ప్రయత్నాల్లో నిమగ్నమైన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు రద్దు చేయగా జిల్లా స్థాయి లోనూ పలు పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో లోక్ సభ

మిగతా 2లో..

---

# గ్రేటర్‌పై కొండా చూపు

- ఆపరేషన్ ఈస్ట్ సక్సెస్
- హస్తం వైపు కార్పొరేటర్లు , నాయకులు
- సీఎం సమక్షంలో చేరనున్న 15 మంది ?



## పోలియో రహిత జిల్లాగా
# జనగామను తీర్చిదిద్దుటకు కృషి

- జిల్లాలో 100 శాతం పల్స్ పోలియోకు చర్యలు
- అందరూ బాధ్యతాయుతంగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి
- జిల్లాలో పోస్టింగ్ వచ్చాక మొదటి సారి తన కుమారునికి పోలియో చుక్కలు వేయడం సంతోషంగా ఉంది
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

2 లో



# దళిత బంధు పథకంలో ఎంపికైన లబ్ధిదారుల అకౌంట్లో నిధులు జమ చేయాలి

**లబ్ధిదారులతో కలిసి చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తాం**

**పరకాల దళిత బంధు సాధన నియోజక వర్గ కన్వీనర్ ఏకు కార్తీక్**



పరకాల, మార్చి 3, సూర్య న్యూస్: దళితబంధు పథకంలో రెండవ విడతలో ఎంపికైన లబ్ధిదారుల అకౌంట్‌లో వెంటనే నిధులు జమ చేయాలని పరకాల దళిత బంధు సాధన నియోజక వర్గ కన్వీనర్ ఏకు కార్తీక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దళితబంధు రెండో విడత లబ్ధిదారులకు వెంటనే వారి అకౌంట్‌లో నిధులు జమ చేయని పక్షంలో లబ్ధిదారులతో కలిసి చలో హైదరాబాద్ కార్యక్రమా న్ని నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శాంతియు తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. సమావే శంలో కామారెడ్డి పల్లి సర్పంచ్ కుమారస్వామి, బుస భద్రయ్య, వాసు, వరుణ్, రాజు తదితరుల పాల్గొన్నారు.

# నామినేటెడ్ ఎవరికో?

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికలు సమీపిస్తుండగా ఆలోపే పదవులు భర్తీ చేస్తారా..... ఎన్నికల తరువాతే పదవుల పందేరం ఉంటుందా అనే సందిగ్ధంలో ఆశావహులు ఉన్నారు. అయితే పదవులు ఎప్పుడు భర్తీ చేసినా తమకే దక్కేలా నేతలు లాబీయింగ్ లో నిమగ్నమయ్యారు.

## త్వరలోనే లోక్ సభ నోటిఫికేషన్....

త్వరలోనే లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ తరుణంలో నామి నేటెడ్ పదువులను ఆశిస్తున్న నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే యత్నాల్లో ఉన్నారు. కాంగ్రెస్ ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులను రద్దు చేయగా పార్టీలో కష్టపడి పని చేసిన వారికి పదువులను కట్టబెట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. దీంతో త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉంటుందని పలువురు భావించారు. మొదట్లో లోక్ సభ ఎన్నికలకు ముందే నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారనే ప్రచారం జరిగినా ఇప్పుడు ఎన్నికల తరువాత జరుగుతుందా అనే మీ మాంసం నెలకొంది. ఎన్నికల ముందు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తే పదవులు రాని వారు పార్టీ అభ్యర్థుల తరుపున పని చేయరనే భావనతో కొంత కాలం ఆవుతారని ప్రచారం జరుగుతుండడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.

## గ్రంథాలయ సంస్థకు తీవ్ర పోటీ ...

ఇక జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారి సంఖ్య తక్కువగా ఏమీ లేదు. ముఖ్యంగా జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల్లో ఎలాంటి రాజ కీయ ఒత్తిళ్ల లేకుండా గౌరవ ప్రదమైన హోదా కలిగిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి కోసం తీవ్ర పోటీ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ల నియామకం కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. అయితే ఓ పక్క రాష్ట్ర స్థాయి పదవుల కోసం ప్రయత్నిస్తూనే అది దక్కక పోతే ఉమ్మడి జిల్లా , జిల్లా స్థాయి పదవులు దక్కించుకోవాలనే వ్యూహంతో పలువురు నేతలు ఉన్నారు. పదేళ్ల తరువాత కాంగ్రెస్ అధికారంలో కి రావడంతో ఎలాగైనా పదవి పొందాలనే ధృడ నిశ్చ యంతో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులను రద్దు చేసి నాటి నుంచే ఆశావహులు తమ ప్రయ త్నాలు మొదలు పెట్టారు. ఉమ్మడి జిల్లాలోని వ్య వసాయ మార్కెట్లతో పాటు ఆలయాల పాలక వర్గాలు, ఇతర నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. అంతేకాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా , మండల స్థాయి లో రైతు బంధు సమన్వయ సమితులు ఏర్పాటు చేసింది. వీటిని కొత్త ప్రభుత్వం రద్దు చేస్తుందా కొనసాగిస్తుందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పదవులు తమకు ఇవ్వాలంటూ పలువురు నేతలు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

## గుంతల మయమైన రోడ్డుకు మరమ్మత్తులు...!

**ముందుకు వచ్చిన బోడ భీమ్ సింగ్ నాయక్**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గుంతల మయమై ప్రమాదకరంగా మారిన రోడ్డును అమృతండా గ్రామానికి చెందిన బోడ భీమ్ సింగ్ నాయక్ తన సొంత ఖర్చులతో బాగు చేయించాడు. తిమ్మరాయిన్ పహాడ్ గ్రామం నుండి పాపయ్యపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయమై ప్రమాదకరంగా మారింది. ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వ పాలకులు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో అమృతండా గ్రామానికి చెందిన బోడ భీమ్ సింగ్ నాయక్ ముందుకు వచ్చి తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారు కోళ్ల ఫామ్ సమీపంలో జెసిబి సహాయంతో గుంతల మయమైన రోడ్డు పై మట్టిని పోస్తూ మరమ్మత్తులు చేయించాడు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు, పలువురు భీమ్ సింగ్ నాయక్ ను అభినందించారు.

## పోలియో రహిత జిల్లాగా జనగామను తీర్చిదిద్దుటకు కృషి

జనగామ అర్బన్, మార్చి 03, మేజర్ న్యూస్: జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. అదివారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో తన కమారుడు అర్హాన్ ఫాజ్ కు ఆయన సతీమణి డాక్టర్ అఫ్రీన్ తో కలిసి మొదటి సారిగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా ను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బందికి తగు సూచనలు జారీ చేసి చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో 293 పల్స్ పోలియో కేంద్రాలు, 16 మొబైల్ టీమ్స్, 76 హై రిస్ ప్రాంతాలు, 29 రూట్ల లోట 1172 మంది వైద్య సిబ్బందితో పల్స్ పోలియో చుక్కలు వేయుటకు పక్క ప్రణాళిక రూపొందించామన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని వారిని గుర్తించి ఇంటింటికి తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పోస్టింగ్ వచ్చాక మొదటి సారి తన కమారుడికి పోలియో చుక్కలు వేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ సుగుణాకర్ రాజు , రవీందర్ గౌడ్, సుధీర్ కుమార్, సంధ్య, జనార్ధన్ , స్థానిక ఎంపిటీసీలు నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

హనుమకొండ టౌన్, మార్చి 3, మేజర్ న్యూస్ : శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 15 మంది ప్రముఖ వైద్యులు పాల్గొని రోగులను పరిశీలించి తగిన సూచనలతో పాటు మందులు అందించారని అన్నారు. ప్రధానంగా నరాల వైద్య నిపుణులు డాక్టర్ నిహార్ పొట్లూరి, క్లినికల్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ వి. కోటిరెడ్డి, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ బి. ప్రియాంక, జనరల్ సర్జన్ డాక్టర్ కూరపాటి రమేష్, గైనకాలజిస్ట్ కూరపాటి రాధిక, నడుము నొప్పి కిడ్నీ సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ యు. కిరణ్, కంటి వైద్య నిపుణులు జె.ఎస్.రావు, దంత వైద్య నిపుణులు చంద్ర చరణ్, డాక్టర్ వికాస్ గోనిశెట్టి, స్నిగ్ధ గునిశెట్టి, ఈఎన్టి వైద్యులు డాక్టర్ ఆశాజ్యోతి, ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ పుల్లూరు తిరుపతి, డాక్టర్ ఎల్. ఈశ్వర్ ప్రసాద్, ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ రాజేష్ లాంటి వైద్యులు పాల్గొని రోగులను పరిశీలించి పలు సూచనలు చేశారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 1000 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ట్రస్టీ బి.సాయినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో బీసీ సంక్షేమ హాస్టళ్లు

**వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**



హనుమకొండ టౌన్, మార్చి 3, మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమ హాస్టల్లో సమస్యల వలయంలో చిక్కుకున్నాయని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంక్షేమ హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలు భవిష్యత్తు కార్యచరణ చర్చించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టుమెట్రిక్, ప్రిమెట్రిక్ బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా హాస్టల్లో రికార్డ్ సరిగా మెయిన్ టెన్ చేయడం లేదని వసతి గృహంలో బియ్యం, కూరగాయలు, గ్రసరి, ఆదివారం చికెన్ అన్నింటిలో విద్యార్థుల సంఖ్య కంటే అదనపు సంఖ్యను రిజిస్టర్లో మాన్యువల్ గా రాసుకుంటూ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు.గతంలో బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ ఉండేదని కరోనాకాలంలో దాని సాకు తో బయోమెట్రిక్ ను తీసివేయడంతో విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా అధికారులకు చూపిస్తూ తద్వారా రోజు మిగులు బియ్యం కూరగాయలు ఇతర కిరాణం, సామాగ్రి, ఉప్పులు, పప్పులు అన్నిటిపై పెద్ద స్కాం హాస్టల్ లో నడుస్తున్నదని ఆరోపించారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర న్యాయవిచారణ చేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులను సస్పెండ్ చేసి హాస్టల్ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యురంజిత్, ఏఐఎస్ఎఫ్ వేల్పుల చరణ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ యార సుజాత-సంజీవరెడ్డి



మొగుళ్ళపల్లి మార్చి 3 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో పోలియో చుక్కల కేంద్రాన్ని ఎంపీపీ యార సుజాత-సంజీవరెడ్డి, జడ్పిటిసి జోరుక సదయ్య, మండల వైద్యాధికారిణి డాక్టర్ పోరండ్ల నాగరాణి, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్



రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పోలియో చుక్కలు వేయించి..అంగవైకల్యం లేని సమాజాన్ని నిర్మిద్దామని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. రెండు చుక్కలు..నిండు జీవితానికి భరోసానిస్తాయని, తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, అంగన్వాడీ టీచర్ బత్తిని అనిత, ఆశా వర్కర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మెసెంజర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌కు వినతి పత్రం అందజేత



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రాలలో (ఎమ్మార్సీ) పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి ఆదివారం కేసముద్రం మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను కలసి వినతి పత్రం అందజేశారు. మెసెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలైన సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని బిక్షపతి కోరారు.గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీ లో పని చేస్తూ చాలీచాలని జీతాలతో జీవనం కొనసాగిస్తున్న మెసెంజర్లకు వేతన సవరణ లో న్యాయం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని బిక్షపతి ఎమ్మెల్యేను కోరారు.కాగా మెసెంజర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని,తమ సర్వీస్ ను గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని మెసెంజర్లు చేస్తున్న డిమాండ్ ను సీఎం కు విన్నవిస్తామని ఎమ్మెల్యే మురళి నాయక్ హామీ ఇచ్చినట్లు బానోత్ బిక్షపతి తెలిపారు.



## సి.యల్.బి అమ్మ కానుక అవార్డుల ప్రదానం

### ముఖ్య అతిథులు,గా, కొదండరాం,ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూరు మార్చి 03.మేజర్ న్యూస్. (సూర్య): తొర్రూరు... హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియం లో చుక్క లక్ష్మీ బాయి జ్ఞాపకార్థం కౌన్సిల్14వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ అవార్డుల ప్రదానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సి.యల్.బి అవార్డు కమిటి తో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కొదండరాం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల కు అవార్డు లు ప్రదానం చేసినారు.

## నిండు ప్రాణాలకు రక్షణ పల్స్ పోలియో చుక్కలు

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మహబూబాబాద్ టౌన్ ,మార్చి03, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు తో కలసి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదివారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కచ్చితంగా గ్రామాల్లో గాని మండలాల్లో గాని చిన్నపిల్లలకు కచ్చితంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలకు పోలియో చుక్కలు వేసి వారి యొక్క నిండు ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా వారి యొక్క తల్లిదండ్రులకు సూచించారు పోలియో వ్యాధి నుండి వారి యొక్క పిల్లలను రక్షించుకోవచ్చు అనిఅలాగే అక్కడ ఉన్నటువంటి ఆశ వర్కర్లకు, వైద్య అధికారులకు ఈ పోలియో చుక్కల కార్యక్రమం 100% శాతం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వైద్యాధికారులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల మందు వేసిన జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసిం



గూడూరు మార్చి 3 మేజర్ న్యూస్ (:సూర్య ): మండల కేంద్రంలో ఆదివారం రోజున జాతీయ పల్స్ పోలియో రోజు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఖాసీం సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో మందు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నాగపురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య మార్చ్( 3) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని నాగపురం గ్రామంలో పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న



పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు ఏఎన్ఎం అనిత ఆశా వర్కర్ ఆరోగ్య ఆయమ్మ రాధిక ఆయమ్మ ప్రణీత గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎరబాటి మాతాజీ



మొగుళ్ళపల్లి మార్చి 3 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పుట్టిన పాపనుండి 5 సంవత్సరాల పిల్లలు ఉన్న తల్లిదండ్రులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎరబాటి మాతాజీ పిలుపునిచ్చారు. ఆదివారం మొగుళ్లపల్లి మండలంలోని గణేష్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమానికి తన కూతురును తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి..పోలియో రహిత సమాజాన్ని సృష్టించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.



## పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తొర్రూరు .మార్చి 3 .మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు లో పాలకుర్తి నియోజక వర్గ యం.యల్.ఏ మామిడాల.యశసవిని రెడ్డి పల్స్ పోలియో చుక్కలను 5 సంవత్సరము ల లోపు పిల్లల కు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. యం .యల్ .ఏ. మాట్లాడుతూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి నిండు ప్రాణాలను రక్షణ కల్పించాలని పిల్లల తల్లిదండ్రులకు తెలిపినారు పోలియో చుక్కల కార్యక్రమం 100% నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు యూత్ నాయకులు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గూడ అరుణ్ కుమార్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా ఆదివారం కలిసి పుష్పగుచ్ఛమించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అమీరొద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, తిమ్మరాయిన్ పహడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు, పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ యువ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గూడ అరుణ్ కుమార్ ను కాంగ్రెస్ మండల యువ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువ నాయకులు ఆకులపెల్లి అజయ్, మైదం అనిల్, మహమ్మద్ ఆసిఫ్, ఓరుగంటి అనిల్ కుమార్, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్లో 2004-05 విద్యా సంవత్సరంలో 10 తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల పూర్వ హెచ్ఎం.మారం రాజు నారాయణరావు, ప్రస్తుత హెచ్ఎం.కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ తమ వృత్తి లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని,అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళు తుందని అన్నారు. అనంతరం పూర్వ,ప్రస్తుత హెచ్ఎం తోపాటు ఆ బ్యాచ్ కు బోధించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, పుష్పలీల,సూర్యప్రకాష్, బండి లక్ష్మణ్, బండారు మధు లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎలగలబోయిన అనిల్, కోడి సురేష్, ఎండీ.జానీ, మర్రిపెల్లి లెనిన్,బొమ్మర బోయిన సతీష్, చిలుముల మహేష్, నాగెల్లి రంజిత్, కీర్తి నవీన్, ఎండీ.అమీర్, నర్మద, కల్పన,మమత,రజిత, శ్రీలత, సరిత, లావణ్య తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

కేసముద్రం,మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ తొలుత గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం,ముత్యాలమ్మ తల్లి గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు వచ్చాయని, టిఆర్ఎస్ పార్టీ పాలనలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,ఇక ప్రజల కష్టాలు తీరినట్లేనని, రాష్ట్రంలోని నిరుపేద, బడుగు బలహీన వర్గాల





ప్రజలు సుఖ సంతోషాలతో జీవించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, రాయపురం సాంబయ్య, కేసముద్రం టౌన్ అధ్యక్షులు రావుల మురళి,ధన్నసరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, మండల కోశాధికారి చిదురాల వసంతరావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పోలేపాక నాగరాజు,గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు,మెట్టు రవిందర్, అరిగే విజేందర్, అడప రమేష్, పబ్బతి సారంగం,పరిపూర్ణ చారి, రమేష్, తరాల సుధాకర్, బాదావత్ సుమన్, చెడిపల్లి ఏలెందర్,నరేశ్, పరకాల కుమార్,వీరన్న, యాకూబ్, బట్టు మధు, పలుస రాకేష్,తండ వెంకన్న, రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు,జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన ముసుకు లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహం పై అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, అమ్మ రాజేష్ లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నార్లాపురం ఐల య్య, గ్రామ పార్టీ కార్యదర్శి జన్ను నరేష్, కర్దూరి కొమురయ్య, గోవింద్ సంపత్ లు ఉన్నారు.



# పోలియో రహిత నియోజకవర్గంగా మారుస్తా..!



### చిన్నారుల ప్రాణాలకు రక్షణ పోలియో చుక్కలు

### పిల్లల స్వీయ రక్షణ బాధ్యత తల్లిదండ్రులదే

### పాలకుర్తి మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పాలకుర్తి, మార్చి 03 (మేజర్ న్యూస్ సూర్య ): పాలకుర్తిని పోలియో రహిత నియోజకవర్గంగా మారుస్తానని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని , వారి నిండు ప్రాణాలకు స్వీయ రక్షణ కల్పించే భాధ్యత పిల్లల తల్లిదండ్రులదేనని తెలిపారు. పోలియో చుక్కల కార్యక్రమం 100% విజయవంతంగా నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రవి రాథోడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ, ఎంపీటీసీ కమ్మగాని



పుష్పలీల నాగన్న, పిసిసి మాజీ సభ్యులు గంగు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ టౌన్ ,మార్చి03, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అంబరీష్ ఆధ్వర్యంలో ఆదివారం గుమ్మనూరు ప్రైమరీ స్కూల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, అంగవైకల్యం రాకుండా కాపాడునని పేర్కొనడం జరిగింది. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.అంబరీష్ మాట్లాడుతూ ఈరోజు పోలియో చుక్కలు వేసుకోని వారు రేపు ఇంటింటి సందర్శనలో వేసుకోవాలని దీన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్, డిఐఓ డాక్టర్ విజయకుమార్, యూపీఎస్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, పల్స్ పోలియో నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్, కె.వి.రాజు, గీత హెల్త్ ఎడ్యుకేటర్, డిపిఓ రుక్మొద్దీన్, డాక్టర్ కిరణ్మయి మరియు విజయ్ కుమారి,వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా అండగా ఉంటాం



మహబూబాబాద్ టౌన్, మార్చి03, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఆదివారం బాలాజీ గార్డెన్స్ లో లంబాడీ పోరాట హక్కుల సమితి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొన్న డోర్నకల్ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ డా.రామ చంద్రు నాయక్, మానుకోట శాసన సభ్యులు డా. మురళీ నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ నెహ్రూ నాయక్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. లంబాడా కులస్థులకు సమస్యలకు ప్రాధాన్యత కల్పించి, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యేలు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోతు నెహ్రూ నాయక్ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### తెగుళ్ల మందులు వాడి వరి పంటలో

## అధిక దిగుబడిని సాధించాలి

### టిడిజిఎల్ భానుచందర్ రెడ్డి

### కర్టేవా అగ్రి సైన్స్ ఉత్పత్తులపై రైతులకు అవగాహన సదస్సు

నెల్లికుదురుమార్చి 3 మేజర్ న్యూస్(సూర్య) వరి పంటలో వచ్చే తెగుళ్ల నివారణకు కర్టేవాఅగ్రిసైన్స్ మందులు వాడితెగుళ్లు నివారించివరి పంటలో అధిక దిగుబడి రాణించాలని కర్టేవా అగ్రిసైన్స్ కంపెనీ టి డి జి ఎల్ భానుచందర్ రెడ్డి అన్నారు.ఆదివారంమండల కేంద్రంలో కర్టేవ అగ్రి సైన్స్ ఉత్పత్తులపై రైతులకుఅవగాహన నిర్వహించారు. అనంతరంభాను చందర్ రెడ్డి మాట్లాడుతూవేసంగి వరి పంటలో సుడిదోమ నివారణకు పెక్సలాన్,గెలీలియో సెన్సా మందులు వాడినాణ్యమైన దిగుబడి సాధించాలని అన్నారు.వరి పంట లో వచ్చేచీడపురుగులు వాటి నివారణకుకర్టేవాఅగ్రి సైన్స్ ఉత్పత్తులను ఆడాలని క్లుప్తంగా వివరించామని అన్నారు.ఈకార్యక్రమంలో మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి,జిల్లా కర్టేవా సేల్స్ ఆఫీసర్ నలమాస శ్రీనివాస్,ఎండిఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళా మణులకు హనుమాండ్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చీరల పంపిణీ



తొర్రూర్ మార్చ్ 03 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలంలోని నాంచార్ మడూర్, వెలికట్టె గ్రామాలలో .హనుమాండ్ల. ఝాన్సీ రాజేందర్ రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూర్ మాజీ సర్పంచ్ పెదగాని .సోమయ్య, వెలికట్ట నాంచార్ మధుర్, గ్రామాలలోని మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యువజన సంఘాల, మహిళా సంఘాల, సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివలింగ ప్రతిష్టాపన

### భక్తి శ్రద్ధలతో హోమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు

### శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

### అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు, బంధుమిత్రులు

దామెర సూర్య (మేజర్ న్యూస్): హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో శ్రీ దామేశ్వరాలయం పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈ నెల 1 నుండి సాంప్రదాయ పద్ధతిలో శ్రీ శ్రీ కమలానంద పీఠాధిపతి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణలు మరియు ప్రత్యేక పూజాది కార్యక్రమాలమధ్య హర హర శంభో నినాదాల మధ్య కన్నుల పండుగ గా కొనసాగాయి.గత నాలుగు రోజులుగా నిత్యం భక్తుల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం నిర్వహణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఆదివారం రోజున శివలింగ సహితగణేశ, సుబ్రమణ్య,భవానీమాత,నందీశ్వరుడు, నవగ్రహాలు, ధ్వజాస్తంభ ప్రతిష్టాపన, కార్యక్రమాలు వేలాది మంది భక్తుల నడుమ,అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద పండితుల హోమాది కార్యక్రమాలు, మంత్రోచ్చారణలు, భక్తులు స్వామి నామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాల నుండి వేలాదిగా భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని ఆశీర్వచనాలు పొందారు.శ్రీ దామేశ్వర ఆలయ నిర్మాణ కార్యక్రమాలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తగిన చర్యలు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ,హాజరవ్వగా



వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ దామేశ్వర ఆలయ నిర్మాణ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీ అహర్నిశలు కృషి చేసిన శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి మరియు,ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను హాజరైన భక్తులు పలువురు ప్రముఖులు అభినందించారు.





# పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు...!



### తప్పిన పెను ప్రమాదం... ఐదుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు

### తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారులో చోటుచేసుకున్న సంఘటన

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడ్ విరగడంతో ఒక్కసారిగా వరి పంట పొలాల్లోకి బస్సు దూసుకు వెళ్లిన సంఘటన మండలం లోని తిమ్మరాయిని పహాడ్ గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... నర్సంపేట డిపో నుండి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు మండలంలోని భోజేర్వు గ్రామానికి వెళ్లి సుమారు 30 మంది ప్రయాణికులను ఎక్కించుకొని తిరిగి నర్సంపేట వైపు వస్తుంది. తిమ్మరాయిన్ పహాడ్ గ్రామ శివారులోకి రాగానే బస్సు స్టీరింగ్ రాడ్డు ఒక్కసారిగా విరిగిపోవడంతో రోడ్డు పక్కన ఉన్న వరి పంట పొలాల్లోకి దూసుకుపోయి బురదగా ఉండడంతో ఆగిపోయింది.

బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా వారిని స్థానికులు గమనించి 108 వాహనంలో నర్సంపేటకు తరలించినట్లు తెలిపారు. ఎలాంటి పెను ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.



## చిన్నారులకు రెండు చుక్కలతో ఆరోగ్యవంతం

## పోలియో రహిత దేశంగా భారత్

### ఎంపీపీ మర్క సుమలత రజినీకర్ గౌడ్

ఆత్మకూర్ మార్చి 03,( సూర్య న్యూస్): పోలియో రహిత దేశంగా భారత్‌ను నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చిన్నారి జీవితాల కు రెండు చుక్కలతో జీవితమంతా ఆనందంగా గడపవచ్చని ఆత్మ కూరు ఎంపీపీ మార్గ సుమలత రజినీకార్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రం తోపాటు హౌస్బుజుర్గ్ గ్రామంలో పోలియో చుక్కలను చిన్నారులకు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్క సుమలతరజినికర్ గౌడ్ మా ట్లాడుతూ నిండు ప్రాణానికి రెండు చుక్కలు అంగవైకల్యం రాకుం డ రక్షణ అన్నారు , 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాల న్నారు ,భారతదేశం పోలియో రహిత దేశం గా ఉంది, కానీ కొన్ని దేశాలలో పోలియో ఇప్పటికీ ఉంది, మరియు మనం అశ్రద్ధగా ఉంటే తిరిగి రావచ్చు మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి అలసత్వం చేయవద్దు, ప్రతిసారీ ప్రభుత్వం అందిస్తున్న పోలియో చుక్కలు పిల్లలకు వేయించండి , పోలియో పై విజయం సాధించడం లో దేశానికి తోడ్పడండి అని ప్రజలకు పిలుపు నిచ్చారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు అంగన్వడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారి ప్రిన్సికి కన్నీటి వీడ్కోలు

### సమ్మయ్య గౌడ్ దాతృత్వం

### ప్రిన్సి అంత్యక్రియలకు సమ్మయ్య గౌడ్ ఆర్థిక చేయూత



కేసముద్రం, మార్చి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని అర్పన పల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ కూతురు, హిమోఫిలియా వ్యాధితో బాధపడుతున్న ప్రిన్సి అనే చిన్నారి హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించగా మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి తీసుకువచ్చారు.విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, నివాళులర్పించి,కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..అందరితో పాటు తను సైతం చిన్నారి ప్రిన్సి వైద్య ఖర్చుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించానని,అయినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారి ప్రిన్సి మృతి ఆమె తల్లిదండ్రులకు తీరని లోటని అన్నారు.చిన్నారి ప్రిన్సి ఆత్మకు శాంతి చేకూరాలని సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు.అదే విధంగా ప్రిన్సి అంత్యక్రియలకు సమ్మయ్య గౌడ్ తన వంతు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గంధసిరి వెంకన్న, గందసిరి స్వరూప సోమన్న,మాజీ ఉప సర్పంచ్ గంధసిరి రాజేష్,మోడెం రాజు, గంధం భరత్,గంధసిరి యాకన్న,కందాల రమేష్, చీర వెంకన్న, సిహెచ్ కుమార్,లింగాల యాదగిరి,ఎస్కె ఖాదర్, గంధం శీను,వి.శ్రావణ్,వి. కృష్ణ,కందాల శ్రీకాంత్, ఎస్కె షకిల్ పాషా,ఇ. మధుకర్,అమరాజు శ్రీను, కంచ శ్రీను, కుమార స్వామి, గుండెబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని

# భారీ మెజార్టీతో గెలిపించాలి



### పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం

### సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి మరింత పెరిగిన ప్రజాధరణ

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, మార్చి 03, సూర్య న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల పట్టణ, నడికూడా, ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల విశ్లేషిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల పై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ ఓట్ల కంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పరకాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త గ్రామ వార్డు, బూతు స్థాయి లో కష్ట పడి పని చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయాస్తం ఆరు గ్యారంటీల హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుందని ఇప్పటికే ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజాధరణ మరింత పెరిగిపోయిందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. బిజేపి ఉనికి కోసం తాపత్రయ పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయులుగాఉన్న నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్, బిజేపి పార్టీల నండి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. నిజాయితీగల నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని నాయకులు ఎటువంటి బేశజాలకు పోకుండా కాంగ్రెస్ పార్టీ బోలోపేతమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా, మండల , పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు

# పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలి

### పల్స్ పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం వద్దు

### వైద్య బృందాలు ఇంటింటికి తిరిగి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, మార్చి 03, సూర్య న్యూస్ : పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని పరకాల ఎ మ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రైతు సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభత్వం నేటి నుంచి 5వ తేది వరకు మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అయిదేళ్ల లోపు చిన్నారులకు తల్లి దండ్రులు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పల్స్ పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం వద్దనిఏ ఒక్క ఇంటిని విస్మరించకుండా వైద్య బృందాలు తమకు అప్పగించిన గ్రామాలు, వార్డులలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల మందు వేయ ని చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలని



ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, మార్చి 03, సూర్య న్యూస్: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శాయంపేట మండలం మాందారి పేట గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ ణ రావు చిన్న పిల్లలకు పల్స్ పోలియో టీకా వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ సాయి కృష్ణ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి , చిందం రవి, మారేపల్లి బుజ్జి , నిమ్మల రమేష్, బిక్షపతి, తిరుపతి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

### 13వ డివిజన్ కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్



పరకాల, మార్చి 03, సూర్య న్యూస్ : 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని పరకాల మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజనీ నవీన్ కుమార్ అ న్నారు. ఆదివారం 13వ డివిజన్ లో స్థానిక ప్రాథమిక పాఠశాలలో 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పని సరిగా 0–5 సంవత్సరాల లోపు ఉన్న తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచిం చారు. కార్యక్రమంలో స్థానిక ఆశ వర్కర్లు, వార్డులోని చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గూడ అరుణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్, చెన్నారావుపేట వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, చెన్నారావుపేట మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలకు

# పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ టౌన్, మార్చి 3, మేజర్ న్యూస్ : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ లో ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆదివారం ముఖ్య అతిధిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రులు తప్పనిసరిగా 0-5 సంవత్సరం లోపు పిల్లకు పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యం నుండి కాపాడి ఆరోగ్యంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, వెటర్నరీ హాస్పటల్ సూపర్డెంట్ విజయలక్ష్మి, ఆర్ ఎం ఓ సారంగపాణి, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

హనుమకొండ టౌన్, మార్చి 3, మేజర్ న్యూస్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లో పలు అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నగరంలోని 51వ డివిజన్ బికే రెడ్డి కాలనీలో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ డ్రైనేజ్, 57వ డివిజన్లో అశోక కాలనీలో 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు, సమ్మె నగర్ లో ఏడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టు పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ నగరంలో సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంటేస్టేడ్ కార్పొరేటర్లు నాయిని లక్ష్మా రెడ్డి, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి , వినయ్ రెడ్డి, మానుపాటి శ్రీనివాస్, జాఫర్, అఫ్జల్, పాపిరెడ్డి, సంపత్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రావు, తదితరలు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీల అమలుకు చిత్త శుద్దితో కృషి చేస్తున్నాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### పరకాలలో జీరో కరెంటు బిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి



పరకాల, మార్చి 03, సూర్య న్యూస్: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. ఆదివారం పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జీరో కరెంటు బిల్లు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులుఉన్న ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిల్లో భాగంగా ఫిబ్రవరి లో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి మార్చిలో జీరో బిల్లు వస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో పోలియో చుక్కలను ప్రారంభించిన డాక్టర్ గోపీనాథ్

ధర్మసాగర్ మార్చ్ 3 (సూర్య న్యూస్) ధర్మసాగర్ మండల కేంద్రంలో పోలియో చుక్కలను ప్రారంభించిన డాక్టర్ గోపీనాథ్, అనంతరం వారు మాట్లాడుతూ, 5 సంవత్సరముల పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయాలని డాక్టర్ గోపీనాథ్ తల్లిదండ్రులను కోరారు. ఎక్కడ ఐదు నుండి పదిమంది ఉంటే అక్కడికి వెళ్లి వారి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈరోజు సాయంకాలం వరకు సుమారుగా పోలియో చుక్కలు4054 మంది పిల్లలకి పోలియో చుక్కలను వేయడం జరిగిందని తెలిపారు 98% శాతం వేయడం జరిగిందని అన్నారు .సోమవారం మంగళవారం డోర్ టు డోర్ తిరిగి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ఆశ వర్కర్స్ అంగనవాడి సూపర్వైజర్స్



పాల్గొన్నారు.

## చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

### పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ పూర్ణాచారి



పరకాల, మార్చి 03, సూర్య న్యూస్ : చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు అని పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి అన్నారు. ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమాన్ని కౌన్సిలర్ పూర్ణచారి ప్రారంభించారు. 0-5 సంవత్స రాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తూ తల్లిదండ్రులు తప్పని సరిగా 0-5 సంవత్సరాల లోపు ఉన్న తమ పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైన్స్‌షాపులో కాలం చెల్లిన బీర్ల అమ్మకాలు....!

### ఆందోళనకు దిగిన మద్యం ప్రియులు

### స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

### విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటాం

### నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని భద్రకాళి వైన్స్ లో కాలం చెల్లిన బీర్ల అమ్మకాలు చేపడుతున్న సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నారావుపేట గ్రామానికి చెందిన కొందరు మద్యం ప్రియులు మండల కేంద్రంలోని భద్రకాళి వైన్ షాపుకు వెళ్లి ఐదు బడ్ వైజర్ బీర్లను కొనుగోలు చేశారు. వాటి మీద తేదీలను చూడగా కాలం చెల్లి ఉన్నాయి. దీంతో మద్యం ప్రియులు వైన్ షాపు నిర్వాహకులతో గొడవకు దిగారు. కాలం చెల్లిన బీర్లను ఎలా అమ్మకాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్యం ప్రియులు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆయన భద్రకాళి వైన్ షాప్ కు చేరుకొని కాలం చెల్లిన ఐదు బడ్ వైజర్ బీర్లను స్వాధీనం చేసుకొని మద్యం ప్రియులకు మరో ఐదు కాలం చెల్లని బీర్లను అందించినట్లు తెలిపారు. ఈ



మేరకు కాలం చెల్లిన బీర్ల పై విచారణ జరుపుతున్నామని విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.